నేడు కేసీఆర్ బర్త్ డే వేడుకలు

సంగెం, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారు. సంగెం మండల కేంద్రంలో ఉదయం 9.30గంటలకు కేక్ కట్ చేసి, మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని పార్టీ సంగెం మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి తెలిపారు. బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, చైర్మన్‌లు, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తలనీలాల టెండర్‌పై విచారణ

పర్వతగిరి, ఫిబ్రవరి 16: అన్నారం షరీఫ్ యాకూబ్ షావళి బాబాకు భక్తులు మొక్కుగా సమర్పించిన తలనీలాల టెండర్ వివరాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈమేరకు నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్ పాషా ఆదివారం తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

కరీమాబాద్, ఫిబ్రవరి 16: నగరంలోని కరీమాబాద్ లక్ష్మీనగర్‌కు చెందిన బొల్లు రాకేశ్(20) అనుమానాస్పదంగా మృతిచెందాడు. ఈనెల 15న మిత్రులతో కలిసి బయటకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చి భోజనం చేసి ఇంట్లో పడుకున్నాడు. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి మరణించి ఉన్నాడు. దీంతో మిల్స్‌కాలనీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వివాహిత ఆత్మహత్య

రమ్య (ఫైల్)

ఖిలావరంగల్, ఫిబ్రవరి 16: రైలుకింద పడి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ పీ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన వివాహిత గోపాల రమ్య(35) కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది వరంగల్, చింతల్‌పల్లి రైల్వేస్టేషన్ మధ్య ధర్మారం సమీపంలో గూడ్సు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంది. వరంగల్ రైల్వేస్టేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించి, మృతదేహాన్ని తండ్రి రాజారాంకు అప్పగించినట్లు తెలిపారు.

జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక

జన్ను హర్షిత్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 16: జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లికి చెందిన జన్ను హర్షిత్ ఎంపికయ్యాడు. 2వ హెచ్ఎఫ్ ఆల్ ఇండియా ఇంటర్, డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 17 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్నాయి. లేజర్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న హర్షిత్‌కు జై జవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చినట్లు నిర్వాహకుడు ఇట్యాల శ్రీనివాస్ తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు జన్ను కుమార్, గట్టు సంపత్, చెక్కర స్వామి, కోచ్ జన్ను రాకేశ్, జన్ను రమేశ్, విజయ్ అభిందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

న్యూయార్క్‌లో కేసీఆర్ బర్త్ డే వేడుకలు

కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన ఎన్ఆర్ఐలు

నర్సంపేట, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఆదివారం న్యూయార్క్ పట్టణంలో ఘనంగా జరిగాయి. భారత రాష్ట్ర సమితి అమెరికా ఆధ్వర్యంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహించారు. నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ భాస్కర్ పిన్నా ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి పలువురికి పంచారు. 'లాంగ్ లీవ్ కేసీఆర్, బీ ఏ రియల్ హీరో కేసీఆర్.. హ్యాపీ బర్త్ డే కేసీఆర్ సార్' అంటూ ఎన్ఆర్ఐలు నినదించారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పలువురు ఎన్ఆర్ఐలు, బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎన్ఆర్ఐ భాస్కర్ పిన్నా కూడా రక్తదానం చేశారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ యూఎస్ఏ టీం సభ్యులు ఉన్నారు.

న్యూయార్క్‌లో కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న ఎన్ఆర్ఐలు

న్యూయార్క్‌లో రక్తదానం చేస్తున్న ఎన్ఆర్ఐ భాస్కర్ పిన్నా

అభివృద్ధి చేయలేకనే అక్రమ కేసులు

- బీఆర్ఎస్ నాయకులు కన్నెర్ర చేస్తే తిరిగి అమెరికాకు అత్తాకోడళ్లు
- పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్

రాయపర్తి, ఫిబ్రవరి 16: కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పనులు చేయడం చేతకాక ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో అమెరికా నుంచి వచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డికి పాలకుర్తి నియోజక వర్గ ప్రజలు, ప్రాంతాలు, సమస్యలు, కష్టనష్టాలపై ఏం అవగాహన ఉందని ప్రశ్నించారు. మండలంలో ఎమ్మెల్యే ఎక్కడ ఏయే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారో తెలపాలన్నారు. రాయపర్తి మండలంలో రౌడీ రాజకీయాలు, గూండాయిజాలకు చోటు ఉండదని గుర్తించాలన్నారు. మైలారంలో జరిగిన గ్రామ దేవతల ఉత్సవాల్లో ఎమ్మెల్యేను అడ్డుకున్నారంటూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమం గా కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారి కన్నెర్ర చేస్తే అత్తాకోడళ్లు తిరిగి అమెరికాకు పరుగులు తీసేరోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూసమధు, గారె నర్సయ్య, బందెల బాలరాజు, లేతాకుల రంగారెడ్డి, మధూకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి రాజు, సంది దేవేందర్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, గజవెల్లి ప్రసాద్, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, ఉబ్బాని సింహాద్రి, చెడుపాక కుమారస్వామి, అయిత రవి, గారె వెంకటేశ్, చెడుపాక యాకయ్య పాల్గొన్నారు.

అవసరార్థులకు సేవలందించడమే లక్ష్యం

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

మైలారంలో పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 16: అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యమని శ్రీరాజరాజేశ్వరీ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్స్ (ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్) చైర్మన్, మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మైలారం ఎస్సీకాలనీకి చెందిన లింగాల కొమురయ్య కుమార్తె వివాహం కోసం రూ.10వేలు అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో దవాఖానాల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బైరు సుధాకర్‌ను పరామర్శించి రూ.10వేలు అందజేశారు. శివరామపురంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తాటికాయల యాకమ్మ, తాటికాయల రాజు, చెడుపాక ఉప్పలయ్యను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. తొర్రూరులోని ప్రైవేట్ దవాఖానాలో చికిత్స పొందుతున్న గట్బెట వెంకన్నకు రూ.5వేలు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, మధుకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంది దేవేందర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కోల సంపత్, మునావత్ రవినాయక్, బైరు యాకన్న, గూడెల్లి వెంకటయ్య, బోయిని కొమురయ్య, ఈర్ల మల్లయ్య, కనుకట్ల సోమయ్య, కుమార్, గజవెల్లి ప్రసాద్, బాద సుధాకర్, గట్బెట కొమురయ్య పాల్గొన్నారు. మైలారంలో ముదిరాజ్ కులస్తుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులకు సొంత నిధులతో శ్రీకారం చుట్టారు. గణేశ్‌కుంటతండాలోని ఆంజేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.30వేలు అందజేశారు. తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, నాగపురి సోమయ్య, చెడపాక కుమార్, భూక్య జగన్ పాల్గొన్నారు.

విద్యార్థినితో అధ్యాపకుడి అసభ్య ప్రవర్తన

ఏకశిల జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

కళాశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 16: వరంగల్ కొత్తవాడలోని ఏకశిల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థినితో అధ్యాపకుడు రమేశ్ అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ కుటుంబ సభ్యులు ఆదివారం ఆందోళనకు దిగారు. అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల వద్ద నిరసన తెలిపారు. మట్టెవాడ పోలీసులు కళాశాలకు చేరుకుని వివరాలను తెలుసుకుని, ఆందోళన విరమింపజేశారు. కాగా, కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలు కొనసాగుతున్న సమయంలో విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన అధ్యాపకుడు రమేశ్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు గౌడ్, ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్, జిల్లా కన్వీనర్ రోహిత్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, శ్రీనాథ్, గణేశ్, రఘు, నితిన్, శ్రీసాయి పాల్గొన్నారు.

ఆదమరిస్తే అనంత లోకాలకే..

ముచ్చింపుల - రంగాపూర్ రోడ్డుపై ప్రమాదకరంగా గుంత

రోడ్డుపై గుంత చూపుతున్న గ్రామస్తులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 16: మండలంలోని ముచ్చింపుల – రంగాపూర్ మధ్య రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. ఈ దారిలో రాత్రి పగలు రైతులు, ప్రజలు కాలి నడకన, ద్విచక్ర వాహనాలు, ఫోర్‌వీలర్స్‌పై రాకపోకలు సాగిస్తుంటారు. ఏమాత్రం ఆదమరిచి వెళ్లినా గుంతలో పడి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి గుంత పూడ్చేయాలని ముచ్చింపుల గ్రామస్తులు బొట్ల నరేష్, బొట్ల ప్రతాప్ డిమాండ్ చేస్తున్నారు.

ఆర్డీఎఫ్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు

డాన్స్ చేస్తున్న కళాశాల విద్యార్థులు

పర్వతగిరి, ఫిబ్రవరి 17: మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుతాపాయ్ విద్యాలయ జనరల్ అండ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫస్టియర్ విద్యార్థులు సెకండియర్ విద్యార్థులకు ఇచ్చే వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. సెకండియర్ విద్యార్థులు రెండేళ్ల అనుభవాలను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ మాట్లాడుతూ మెరుగైన ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఏ.రాజు, సుధాకర్, సైదులు, సంతోష్, శ్రీనివాస్, జయశంకర్, హైమావతి, మహేశ్, సతీష్ పాల్గొన్నారు.

ఎస్జీటీగా గురిజాల వాసి నియామకం

నియామక పత్రాన్ని అందుకుంటున్న రాజేశ్

నర్సంపేట, ఫిబ్రవరి 16: మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన మెట్టు రాజేశ్ ఆదివారం డీఈవో జ్ఞానేశ్వర్ చేతులమీదుగా ఎస్జీటీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నాడు. అతడు 2008లో బీఈడీ అర్హతతో డీఎస్సీ రాయగా ఉద్యోగ అర్హత పొందాడు. కానీ ఎస్జీటీ పోస్టులను అప్పట్లో టీటీసీ చేసిన అభ్యర్థులకు కేటాయించారు. బీఈడీ చేసిన అభ్యర్థులకు నష్టం జరిగింది. దీంతో బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. కేసు తీర్పు అనుకూలంగా రావడంతో బీఈడీ చేసిన వారిని కూడా ఇప్పుడు ఎస్జీటీలుగా తీసుకున్నారు. అందులో మెట్టు రాజేశ్ కూడా ఉండగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, ఫిబ్రవరి 16: కార్యకర్తల కష్ట సుఖాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ తోడుంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లికి చెందిన మంద పద్మ ఇటీవల మృతిచెందింది. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ గ్రామ నాయకులు గొట్టం ప్రతాప్‌రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కాంతుల మల్లయ్య కుమారుడు కాంతుల రాజశేఖర్–పల్లవి వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి హాజరై ఆశీర్వదించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అయిత రాంచందర్, చందు రామ్‌యాదవ్, చందు సతీష్‌యాదవ్, ఉబ్బాని సింహాద్రి, అయిత రవి, పీరని రవీందర్, అయిత రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు స్కోచ్ అవార్డు

ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి

ఖానాపురం, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు లభించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో జ్యూరీ సభ్యుల చేతులమీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి అవార్డు అందుకున్నారు. దేశాభివృద్ధికి కృషిచేస్తున్న వ్యక్తులు, సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డుకు ఎంపిక చేస్తుంది. ఇక్కడి సైనిక్‌స్కూల్‌కు చెందిన 27 మంది విద్యార్థులు త్రివిధ దళాల్లోకి, తెలంగాణ పోలీస్ అకాడమీకి ఎంపికవడం, అదేవిధంగా 20 మందికి పైగా విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ఇండియన్ మేరీ టైమ్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీల్లో సీట్లు సాధించినందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపికచేసిందని పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు బాలరాజు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 16: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు న్యాయం చేయడంలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. 20న ఉదయం 11 గంటలకు సుందరయ్య పార్కు నుంచి ఇందిరా పార్కు వరకు ప్రజా ప్రదర్శన చేపట్టి ధర్నా చౌక్‌లో బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మృతురాలి కుటుంబానికి 'పెద్ది' పరామర్శ

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్

నర్సంపేట, ఫిబ్రవరి 16: పట్టణంలో మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీరుద్రమ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తల్లి గోగుల జయశ్రీ(67) ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత జయశ్రీ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు బండి రమేశ్, దేవోజు సదానందం, చుక్క అనిల్, రవీందర్, సాంబయ్య, యాదగిరి అన్నారు. మృతురాలి కుటుంబాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ పరామర్శించారు.

రాయపర్తి : కొత్తూరులో గురువులతో పూర్వ విద్యార్థులు

గీసుగొండ : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనాలు

రాయపర్తి/ గీసుగొండ, ఫిబ్రవరి 16: రాయపర్తి మండలం కొత్తూరు జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యా ర్థులు సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత పాఠశాలలో కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. గురువులు వెంకటేశం, వెంకటేశ్వర్‌రావు, యాదవరెడ్డి, ప్రభాకర్‌రావు, మహ్మద్ చోటేమియా ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. పూర్వ విద్యార్థులు శ్రవణ్, నాగరాజు, రంజిత్, చంద్రశేఖర్, శాంతికుమార్, సురేశ్, రజిత, రాజేశ్వరీ, కోమల, సంపత్, రాంబాబు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితులను కలిసి ఆర్థికసాయం అందించారు.

గీసుగొండ మండలం మరియపురంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. నాటి ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. పూర్వ విద్యార్థి, ఎస్‌బీఐ మేనేజర్ వేణుమాధవ్, చోళమండల్ మేనేజర్ బిళ్ల కోటేశ్వర్, పోలీసు అధికారి సుమతి, రెవెన్యూ అధికారి మేడిద రాజ్‌కుమార్, పెండ్లి కళాధర్, సుమన్, శంకర్, రాజ్‌కుమార్, ప్రమోద్, సతీష్, రాజు, పావని, వనిత, గీత పాల్గొన్నారు.

బాలుర ఆశ్రమానికి ఆహారం పంపిణీ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 16: సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని బాలుర ఆశ్రమానికి ఆదివారం ఆహారం అందజేశారు. ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమాల్లో మిగిలిన ఆహార పదార్థాలను పడేయకుండా సెల్ నంబర్ 7097363045 ద్వారా తమకు సమాచారం ఇస్తే తీసుకొని, పేదలు, నిరాశ్రయులకు పంపిణీ చేస్తామని సంస్థ అధ్యక్షుడు ఎలుకపల్లి శ్రీధర్ పేర్కొన్నారు.

బాలుర ఆశ్రమానికి అందజేసిన ఆహార పదార్థాలు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నర్సంపేట, ఫిబ్రవరి 16: మండలంలోని గురిజాలలో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన దాసరి కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, నాయకులు బండారి చిన్న వెంకటేశ్వర్లు, మోటూరి రవి, జకమల్ల సాంబయ్య, పంజ లక్ష్మీనారాయణ, యశోద సాంబయ్య, గజ్జి వెంకటేశ్వర్లు, పత్రి కుమారస్వామి, దూడెల ప్రకాశ్, సుధాకర్, రాము, శ్యాం, రాజు, శివ ఉన్నారు.

నిశాంత్‌శర్మకు ఇండియన్ ఐకాన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న నిశాంత్ శర్మ

నర్సంపేట, ఫిబ్రవరి 16: నర్సంపేట పట్టణానికి చెందిన శ్రీమాతాంగి రాజశ్యామల చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ శర్మకు విశ్వగురువు వరల్డ్ రికార్డ్సు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డ్సు ఆదివారం అందించారు. మాతాశ్రీ రాజశ్యామల పంచాయతన ఆలయంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు అందించినట్లు తెలిపారు. ఆయనను పలువురు అతిథులు అవార్డుతోపాటు ఘనంగా సన్మానించారు. నిశాంత్‌శర్మను స్థానిక పురోహితులు అభినందించారు.

కవయిత్రి అరుణ కీర్తి పతాక రెడ్డికి సన్మానం

అరుణ కీర్తిని సన్మానిస్తున్న సాహితీవేత్తలు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 16: ఓరుగల్లుకు చెందిన కవయిత్రి అరుణ కీర్తి పతాక రెడ్డికి ఆదివారం ఘన సన్మానం చేశారు. శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య నవ నవతి మహోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామంలో సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అవధానంలో పాల్